జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 24 ఆగస్టు 2026 పేజీలు:08



## - బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా టి ఆర్ పి

- గుండాల మండలం నుండి చేరికలు

**గుండాల, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి గుండాల మండలం నుండి చేరికలుప్రారంభమయ్యాయి. వివరాలు 2లో



# సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి...!



## -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## - యాద్గార్ పల్లి లో ఘనంగా బోనాల మహోత్సవం



**మిర్యాలగూడ, ఆగస్టు 23,(ప్రజాజ్యోతి):**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్).మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో ఆదివారం బోనాల మహోత్సవా లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గ్రామంలోని ఆలయాలలో ప్రత్యేక పూజలునిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించు కుని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా కలగాలని ఆకాంక్షించారు. మిగతా 2 లో

# రైతు సేవలో పీఏసీఎస్‌లు ముందుండాలి



## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):**
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని భూదాన్ పోచంపల్లి, జూలూరు మండలాలకు చెందిన నూతన పీఏసీఎస్ పాలకవర్గాలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశాయి. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.రైతులకు అవసరమైన సేవలు అందించడంలో పీఏసీఎస్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సహకార సంఘాలను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మిగతా 2 లో

ప్రజాజ్యోతి

సోమవారం 24 ఆగస్టు 2026



# – బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా టి ఆర్ పి

మొదటిపేజీ తరువాయి

టిఆర్పి అధ్యక్షులు తీన్మార్ మల్లన్న పై ఉన్న నమ్మకంతో యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామం నుండి టిఆర్పి జిల్లా అధ్యక్షులు కోమిరిశెట్టి నరసింహులు, టిఆర్పి గుండాల మండల పార్టీ అధ్యక్షులు సరిగెల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న నూతనంగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురిగల రమేష్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలను విశ్వసించి నాయకులు యువకులు పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ననుబాల కుమారస్వామి, బాదే రాజు, చిలుక కళ్యాణ్, చింతకింది శ్రీను, కొంకర బోయిన నరేష్, ఉపేందర్, చంద్రయ్య, సతీష్ తదితరులు ఆదివారం పార్టీలో చేరారు.

## రైతు సేవలో పీఏసీఎస్‌లు ముందుండాలి

మొదటిపేజీ తరువాయి

రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు పాలకవర్గాలు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. పీఏసీఎస్‌ల అభివృద్ధి, రైతుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీఎస్‌ల అభివృద్ధి, రైతులకు మెరుగైన సేవలు, సహకార రంగం బలోపేతం తదితర అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. కార్యక్రమంలో పోచంపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ కొట్టం కరుణాకర్‌రెడ్డి, జూలూరు పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్, పోచంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగూరి పాండు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి...!

మొదటిపేజీ తరువాయి

గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల మహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని, మన ఆచార వ్యవహారాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి,గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.



# వైజాగ్ కరాటే పోటీలలో హరివర్ధన్ గౌడ్ హ్యాట్రిక్ విజయం

## మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అభినందనలు

**దేవరకొండ,ఆగస్టు 23, (ప్రజా జ్యోతి) :**




విశాఖపట్నం (వైజాగ్) వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక కరాటే పోటీలలో దేవరకొండకు చెందిన యువ కరాటే క్రీడాకారుడు హరివర్ధన్ గౌడ్ అద్భుత ప్రతిభ కనబరిచి వరుసగా మూడోసారి బంగారు పతకం (గోల్డ్ మెడల్) కైవసం చేసుకున్నారు. దేవరకొండ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ వి. అంజిగౌడ్ తనయుడైన హరివర్ధన్ గౌడ్, ఈ హ్యాట్రిక్ విజయంతో నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారు.విశాఖపట్నంలో జరిగిన ముగింపు వేడుకల్లో ప్రముఖ సినీ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా హాజరై, హరివర్ధన్ గౌడ్‌కు తన చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

**మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రశంసలు:**

వరుసగా గోల్డ్ మెడల్స్ సాధించి హ్యాట్రిక్ కొట్టిన హరివర్ధన్ గౌడ్‌ను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హరివర్ధన్ గౌడ్ కరాటే రంగంలో సాధిస్తున్న విజయాలు దేవరకొండ నియోజకవర్గానికే వన్నె తెచ్చాయని కొనియాడారు. కఠినమైన శిక్షణ, పట్టుదలతోనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని, రానున్న రోజుల్లో హరివర్ధన్ మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి దేవరకొండ నియోజకవర్గం పేరును దేశవ్యాప్తంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వి. అంజిగౌడ్, క్రీడా అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొని హరివర్ధన్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు, పేదలకు తీవ్ర అన్యాయం

## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ధ్వజం

**దేవరకొండ, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి) :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి గోస తప్పడం లేదని దేవరకొండ మాజీ శాసనసభ్యులు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమ పాలనకు, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ పెద్దన్నలా మారి, పెళ్లైన నెల రోజుల్లోపే 'కల్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల చేతుల్లో పెట్టేవారని గుర్తు చేశారు. కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్లై రెండేళ్లు గడుస్తున్నా కల్యాణ లక్ష్మి నిధులను విడుదల చేయకుండా పేద కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.రైతులకు నిరంతర ఉచిత విద్యుత్, పుష్కలంగా సాగునీరు అందించి వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్



గారిదేనని రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. నేడు కరెంట్ కోతలు, సాగునీటి కొరత, మరియు అరకొర పథకాల అమలుతో రైతులు ఆందోళన చెందుతున్నారని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ పాలన రావాలన్నా, ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావడం ఖాయమని, ప్రజలంతా కేసీఆర్ గారిని మళ్లీ గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి) :**

పెరికేటి శ్రీనివాస చారి కుమార్తె పెరికేటి మౌనికఅభిలాష్‌ల వివాహ వేడుకకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. వారు జీవితాంతం సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, తన హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ మహోత్సవంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, కౌన్సిలర్ పొట్ట మురళి, సర్పంచ్ రమావత్ తులసిరామ్, రామావత్ ఉమెందర్ కుమార్, రమావత్ శ్రీను, బొడ్డుపల్లి కృష్ణ, వడత్య బాలు, వాజిద్ పాషా, ముదిగొండ హరిదాస్, బొడ్డుపల్లి సైదులు, పరిపూర్ణ చారి మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను దీవించారు.



# కామ్రేడ్ నవీన్‌కు విప్లవ జోహార్లు

## వెలిదండలో ఘనంగా అంత్యక్రియలు

**గరిడేపల్లి,ఆగస్టు 23(ప్రజా జ్యోతి):**

వెలిదండ గ్రామంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కామళ్ల నవీన్ అంత్యక్రియలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు అధ్యక్షతన సంతాప సభ జరిగింది.సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పి.సూర్యం మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విప్లవ రాజకీయాల్లో కొనసాగిన నవీన్,పీడిత ప్రజలు, కార్మికుల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడారని కొని యాడారు.అనేక నిర్బంధాలు, కేసులు,చిత్రహింసలను ఎదుర్కొంటూ ఈ ప్రాంతం లో కార్మిక ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు.నవీన్ మృతి పార్టీకి, కార్మిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర,జిల్లా నాయకులు, ఐఎఫ్‌టీయూ నాయకులు,కార్యకర్తలు, కార్మికులు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నివాళులర్పించారు. అరుణోదయ కళాకారులు విప్లవ గీతాలు,డప్పు చప్పుళ్లతో నివాళులర్పించారు.



# మూసి పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

**రామన్నపేట ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి)**



రామన్నపేట మండలంలోని మూసి పరివాహక ప్రాంతానికి మూసీ నీటికి బదులుగా గోదావరి జలాలను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు ఆగస్టు 29 నుండి 30 వరకు జరిగే సిపిఎం పాదయాత్ర ఇందిరా పార్కు వద్ద మహాధర్నాల ను విజయవంతం చేయాలని కోరుతూ రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రామన్నపేట మండలంలోని రైతులకు సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మూసీ నీటికి బదులుగా గోదావరి జలాలను అందించాలని,పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆగస్టు 29,30,31 తేదీలలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై జరిగే సిపిఎం జిల్లా పాదయాత్ర ఇందిరా పార్కు వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని పాదయాత్రలో రైతులు, ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, అలాగే ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్ మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ శాఖ కార్యదర్శి నాగటి లక్ష్మణ్ సిపిఎం గ్రామ శాఖ నాయకత్వం బండ జగన్మోహన్ రెడ్డి, నేమనంది లింగయ్య, బోయిని మల్లేష్, గోగు లింగస్వామి,నాగటి ఉపేందర్, బోయిని రామచంద్రం, ఆవుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మోర్చాల్లో ఇద్దరికి కీలక బాధ్యతలు

- అనంతు గురువయ్య గౌడ్, కాంపాటి రాజు నియామకం





**గరిడేపల్లి,ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):**

బీజేపీ సూర్యాపేట జిల్లా మోర్చా ల్లో గరిడేపల్లి మండలానికి చెంది న ఓబీసీ మోర్చా జిల్లా ఐటీ కన్వీనర్‌గా అనంతు గురువయ్య గౌడ్,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గా కాంపాటి రాజును నియమిం చారు.ఈ సందర్భంగా అనంతు గురువయ్య గౌడ్ మాట్లాడుతూ తనకు అప్పగించి న బాధ్యతను సమర్థ వంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతా నికి కృషి చేస్తానన్నా రు.ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను బీజేపీ వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తానని తెలిపారు.కాంపాటి రాజు మాట్లా డుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ మోర్చా బలోపేతానికి,ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.ఇద్దరి నియామకాలపై పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# సబావత్ బొడ్డు మృతి బాధాకరం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ఆగస్టు 23,(ప్రజా జ్యోతి) :**

చందంపేట మండలం వెంకట్ నాయక్ తండాకు చెందిన సబావత్ బొడ్డు మృతి చెందడం పట్ల దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని, అశ్రు నివాళులను ప్రకటించారు.ఆదివారం వెంకట్ నాయక్ తండాలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే, మృతుడు సబావత్ బొడ్డు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... బొడ్డు మృతి వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రమావత్ మోహన్ కృష్ణ, కేతావత్ శంకర్ నాయక్, వడత్య బాలు, రమావత్ శోభన్, నాగిళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఇరువై ఏళ్లకు...అపూర్వ కలయిక... ఆత్మీయ పలకరింపు



**నిడమనూరు, ఆగష్టు 23(ప్రజాజ్యోతి)**

:నిడమనూరు మండల కేంద్రంలోని గత నిడమనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2005 - 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇరువై ఏళ్లకు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూలు చల్లుతూ వేదిక పైకి సగౌరవంగా వేదికపైకి సాధారణంగా ఆహ్వానించారు.ఇరువై ఏళ్లకు విద్యార్థులందరూ ఒకచోట కలవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ అలనాటి అల్లరి రోజులను గుర్తు చేసుకుంటూ బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు.పాఠశాల ప్రాంగణమంతా తిరిగి చూసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తించుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. తమ కళ్ళముందే చిన్న మొక్కలుగా ఉన్న విద్యార్థులు పెరిగి పెద్దయి వృక్షాలుగా ఎదిగి ఉన్నత స్థాయికి ఎదిగి తను ముందట కనిపిస్తుంటే మనసంత ఆనందంతో నిండిపోయిందని గురువులంతా ముక్తకంఠంతో హర్షం వ్యక్తపరిచారు.మా విద్యార్థులు ఏ స్థానంలో ఉన్న ఉన్నతంగా రాణించి జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల నాటి ప్రధానోపాధ్యాయుడు చిన్నపాక వెంకటేశ్వర్లు, పిటి లు అంజయ్య,అక్కయ్య, ఉపాధ్యాయులు రాణి , చంద్రమౌళి , కంప్యూటర్ శ్రీను, విద్యార్థిని,విద్యార్థులు శ్రీశైలం , రాజశేఖర్, వీసాల గౌవర్ధన్,మధు,అంబేద్కర్, రాంబాబు, మారయ్య, పి.శంకర్ , బి కొండల ,హరికృష్ణ ,మట్టయ్య ,శంకర్ ,వెంకన్న, లక్ష్మణ్ ,శంకర్ ,నరేందర్ రెడ్డి ,కరుణకర్ ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య కిట్లతో సంపూర్ణ రక్షణః ఊట్కూరు సర్పంచ్ కురుమేటి వసుమతి నరసింహ

**నిడమనూరు, ఆగష్టు 23 (ప్రజాజ్యోతి ):**

కల్లుగీత కార్మికులకు తాటి చెట్టు ఎక్కే సమయంలో కాటమయ్య కిట్లు ఎంతో రక్షణ కల్పిస్తాయని ఊట్కూరు సర్పంచ్ కురుమేటి వసుమతి నరసింహ్మ అన్నారు.ఆదివారం ఊట్కూరు గ్రామంలో రైతు వేదిక వద్ద గీత కార్మికులకు ఊట్కూరు సర్పంచ్ కురుమేటి వసుమతి నరసింహ్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ విజయకుమార్ గౌడ్ లు కలిసి కాటమయ్య రక్షక కవచం కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళేటపడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచ కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని,ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రమేశ్ , రవి, శ్రీనయ్య, మాజీ ఎంపీటీసీ సంతృప్తిని సంధ్యానరేందర్, వెంకన్న, జానయ్య, నరేష్ , తదితరులు పాల్గొన్నారు



# దాతల సహకారం అభినందనీయం

- వైకుంఠధామం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

- సర్పంచ్ దున్న శ్రీనివాస్

**నడిగూడెం, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)**

గ్రామాల అభివృద్ధిలో దాతల సహకారం ఎంతో కీలకమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ వైకుంఠధామంలో ఆదివారం గ్రామానికి చెందిన దివ్వెల శ్రీనివాసరావుకనకదుర్గ దంపతుల సహకారంతో బోరు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ వైకుంఠధామాన్ని అన్ని వసతులతో సుందరీకరించి, అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన దాతలు, శ్రేయోభిలాషులు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని కోరారు. దాతల సహకారంతో వైకుంఠధామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజు, నాగారపు సరస్వతి రాము, కాసాని శైలజ సతీష్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, దాత దివ్వెల శ్రీనివాసరావుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.






# మోడువారిన చెట్టులా... ఎస్సీ కార్పొరేషన్...!

## - 1000 కోట్లు కేటాయించి కార్పొరేషన్ కు జీవంపోయాలి

## -దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

## - కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి- టి.స్కైలాబ్ బాబు

**మిర్యాలగూడ, ఆగస్టు 23,( ప్రజాజ్యోతి ):**

దళితుల సంక్షేమం కోసం1974లో ఏర్పడిన ఎస్సీ కార్పొరేషన్ ను గత టిఆర్ఎస్ ప్రభుత్వం,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేశాయని, అనేక మంది దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ నేడు నిరుపయోగంగా మారిందని అది మోడువారిన చెట్టు లా, తలలేని మొండెంలా పడిఉందని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారంగా ఎస్సీ కార్పొరేషన్ కు 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ కి జీవం పోయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారంమిర్యాలగూడలో నిర్వహించిన కెవిపిఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరుశు రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాజీవ్ యువశక్తి పేరిట 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారని ఏ ఒక్కరికి రుణం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ బడ్జెట్ లేకపోవడంతో విడుదల కావడం లేదన్నారు. గతంలో కేవలం రెండు రకాల పథకాలు మాత్రమే కేటాయించి దానిని నీరుగార్చారన్నా రు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలు దళిత నిరుద్యోగులకు ఉపాధి కల్పించింద న్నారు. గతంలో సుమారు 100 రకాల స్కీములు అమలు చేయబడ్డవని, ప్రస్తుతం బడ్జెట్ లేమితో ఎస్సీ కార్పొరేషన్ విలవిల లాడుతుందన్నారు. తక్షణమే 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఎస్సీ కార్పొరేషన్ కు జీవం పోయాలన్నారు. దళితులకు సంస్కరణ చట్టం అనంతరం అసైన్డ్ భూములు కేటాయిం చారని ఆ భూములకు పట్టాలు లేకపోవడంతో అమ్మకం, కొనుగోళ్లకు అవకాశం లేకుండా పోయిందన్నారు. సేద్యం చేసుకోవడానికి అవకాశం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు రైతు బీమాలకు దళితులను అనర్హులుగా చేశారని ఆరోపించారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతువేదికలు, చెత్త డంపింగ్ యార్డుల పేరిట దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములనుబలవంతంగా లాక్కుందని విమర్శించారు. చేవెళ్ల డిక్లరేషన్ లో రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీ మేరకు అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి సేద్యానికి అన్ని రకాల సబ్సిడీలతో కూడిన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అసైన్డ్ భూముల పట్టాల కోసం అన్ని సామాజిక తరగతులను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ  జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసుల ఎక్స్ గ్రేషియోలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహితులకు రావాల్సిన పెండింగ్ ప్రోత్సాహకాలను వెంటనే విడుదల డిమాండ్ చేశారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితి ఏర్పడుతున్నం దున దళితులు, పేదలకు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడిరెక్క మల్లయ్య,జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, బొంగరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ సన్నిధిలో బొల్లం మల్లయ్య యాదవ్

## - బోనాల పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

**కోదాడ/ నడిగూడెం, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)**



బోనాల పండుగ సందర్భంగా కోదాడ పట్టణ పరిధిలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలుచుకోవడం మన సంస్కృతిలో ఎంతో విశిష్టమైన సంప్రదాయమని పేర్కొన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు కోదాడ నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. రైతులు పాడిపంటలతో, ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని, కోదాడ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.



# ప్రతి ఒక్కరూ మహాలక్ష్మమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

# మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

## - గువ్వలగుట్టలో వైభవంగా మహాలక్ష్మమ్మ పండుగ అమ్మవారికి

## - ప్రత్యేక పూజలు చేసిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామవత్ రవిందర్ కుమార్

**దేవరకొండ,చందంపేట, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి) :** ప్రజలందరూ మహాలక్ష్మమ్మ తల్లి అనుగ్రహం పొంది, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు. ఆదివారం చందంపేట మండలం గువ్వలగుట్ట గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన మహాలక్ష్మమ్మ పండుగ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు





నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలందరూ భక్తిభావంతో కలిసికట్టుగా పండుగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబంలోనూ సిరిసంపదలు, సుఖశాంతులు నెలకొనాలని మహాలక్ష్మమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, పార్టీ నాయకులు రమావత్ మోహన్ కృష్ణ, కేతావత్ శంకర్ నాయక్, రమావత్ రాజా, రమావత్ బాలు, వడత్య బాలుతో పాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి

## - రాజయోగిని శకుంతల

**మిర్యాలగూడ, ఆగస్టు 23,(ప్రజాజ్యోతి):** రక్తదానం చేసి ప్రాణాలు నిలిపే ప్రాణదాతలు కావాలని, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం అందరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని బ్రహ్మకుమారి సంస్థ రాజయోగిని శకుంతల కోరారు. రాజయోగిని ప్రకాశమని పుణ్యతిథి సందర్భంగా ఈదులగూడెం బ్రహ్మకుమారి సంస్థ ఆవరణలో ఆదివారం రక్తదాన శిబిరం ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం తో అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రాణదానంచేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో రామ్మోహన్,ప్రకాష్, ప్రసాదరావు,మదన్, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



# టిపిఈటిఎఫ్ నల్గొండ యూనియన్ నూతన అధ్యక్షుడిగా బొజ్జ జానీ ఏకగ్రీవ ఎన్నిక

**నల్గొండ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** టిపిఈటిఎఫ్ నల్గొండ మండల నూతన కార్యవర్గానికి ఆదివారం నల్గొండలోని ఎల్విటి మార్కెట్లో యూనియన్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో నల్గొండ మండల యూనియన్ నూతన అధ్యక్షులుగా బొజ్జ జానీని ఎకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా వరాల స్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శు కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలు యూనియన్ సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గా వరికుప్పల హనుమంతు, గౌరవ అధ్యక్షులు గుండా నాగయ్య సమక్షంలో నిర్వహించారు. నూతన కార్యవర్గంలో జనరల్ సెక్రటరీ వర్కల కృష్ణ, ఉపాధ్యక్షులు సముద్రాల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అప్రోచ్, సహాయ కార్యదర్శిగా వంగాల రమేష్, సంయుక్త కార్యదర్శి షేక్ నదీమ్, ప్రచార కార్యదర్శిగా పట్టి కోటి పరమేష్, మల్లికార్జున్, కోశాధికారులు ఎండి జాహీర్,పైర్ల వెంకన్న,ఆర్గనైజర్ ఖాజా సలిముద్దీన్. ముఖ్య సలహాదారులుగా ఎండి షబ్బీర్ ఎండి గౌస్, మిట్ట కృష్ణారెడ్డి, వడ్డే దేవేందర్ రెడ్డి కూకుడాల చెన్నారెడ్డి, బుర్రి రవీందర్, సయ్యద్, అఖిల్,ఉద్దీన్ ఉన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందు నడవాలని కోరారు.



# పంతంగి గ్రామ శివారులో వ్యక్తి దారుణ హత్య

**– చనగలగుట్ట వద్ద శవమై తేలిన రైతు రాపోలు దానయ్య**

**– క్లూస్ బృందంతో వేలిముద్రలు, ఆధారాల సేకరణ – కేసు నమోదు..**

**విచారణ కొనసాగుతోంది – సీఐ మన్మధ కుమార్**





**చౌటుప్పల్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):**

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ శివారులో దారుణ హత్య చోటుచేసుకుంది. అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాపోలు దానయ్య (36), తండ్రి వెంకయ్య అనే రైతు దారుణంగా హత్యకు గురయ్యాడు.పంతంగి శివారులోని చనగలగుట్ట, రిసార్ట్స్ బావి సమీపంలో దానయ్య విగతజీవిగా పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ వార్త తెలియగానే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, మృతుడి బంధువులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాద ఛాయలు, ఉద్రిక్తత నెలకొన్నాయి.సమాచారం అందుకున్న వెంటనే చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను క్షుణ్ణంగా సేకరించారు.

**ఈ సందర్భంగా సీఐ జి. మన్మధ కుమార్ మాట్లాడుతూ...**

“పంతంగి గ్రామ శివారులో రాపోలు దానయ్య హత్యకు గురైనట్లు సమాచారం రాగానే సంఘటనా స్థలానికి చేరుకున్నాం. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నాం. ఘటనపై కేసు (ఖీ×=) నమోదు చేసి అన్ని కోణాల్లో లోతుగా దర్యాప్తు జరుపుతున్నాం. హత్యకు గల కారణాలు, నిందితుల ఆచూకీ త్వరలోనే గుర్తిస్తాం. దర్యాప్తు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తాం“ అని తెలిపారు.చేతికందివచ్చిన కొడుకు కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. దానయ్య హత్యతో అంకిరెడ్డిగూడెంలో తీవ్ర విషాదం అలుముకుంది.

# ప్రభుత్వం రైతు భీమా ను పునరుద్ధించాలి

**పాలకవీడు, ఆగస్టు23(ప్రజా జ్యోతి ):**

రైతులకు ధీమాగా ఉన్న రైతు బీమాను ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెన్యువల్ చేయకుండా తుంగలో తొక్కాలని చూస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. ఆదివారం రోజు సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం ముసివోడ్డు సింగారం గ్రామానికి చెందిన నకిరేకంటి దుర్గయ్య అనే యువరైతు అనారోగ్యంతో ఆగస్టు 15వ తారీకు రాత్రి మరణించారు. ఆ రైతుకు 0.30 భూమి ఉండి రైతు బీమా బాండ్ కూడా ఉన్నది కానీ అట్టి బాండును అగ్రికల్చర్ అధికారులకు చూపించడంతో ఆ బాండ్ ఇప్పుడు చెల్లదు అని ఆగస్టు 12 కంటే ముందు చనిపోయిన వారికే వర్తిస్తుంది అనితెలిపారు. ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు బీమా బాండ్లను రెన్యువల్ చేయలేదు అని తెలియజేయడంతో వారి కుటుంబ సభ్యుల దగ్గరకు వెళ్లి ఆ రైతు భార్య నకిరేకంటి అంజమ్మ బీమా బాండ్ ను పడ



# ముస్లిం మైనార్టీ గ్రామ అధ్యక్షులుగా షేక్ బాషా

**పెన్ పహాడ్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):**



పెన్ పహాడ్ గ్రామ ముస్లిం మైనార్టీ నూతన అధ్యక్షులుగా షేక్ బాషా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామ ముస్లిం పెద్దల సమక్షంలో ఈ ప్రత్యేక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మజీద్ అమీర్ షేక్ సయ్యద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.నూతన కమిటీ సభ్యులుగా షేక్ సయ్యద్ (బాల సైదులు),షేక్ చాంద్,షేక్ నజీర్, షేక్ మహమ్మద్ జాన్, షేక్ మదర్ సాహెబ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మజీద్ అమీర్ షేక్ సయ్యద్ మాట్లాడుతూ,నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గ కమిటీ రెండు సంవత్సరాల పాటు అధికారంలో కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ బాషా మాట్లాడుతూ,తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరినీ కలుపుకుంటూ,కమిటీ సభ్యుల సహకారంతో ముస్లిం మైనార్టీ అభివృద్ధికి భాగస్వామ్యమవుతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం పెద్దలు, యువకులు,ప్రముఖులు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు.

# బీజేపీ అధ్యక్షుడు మల్సూర్ గౌడ్‌కు ఘన సన్మానం



**పెన్ పహాడ్, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట పట్టణ బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన బుర్ర మల్సూర్ గౌడ్‌ను ఆర్‌వీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి శోభన్ బాబు గౌడ్,అడ్వకేట్ ప్రవీణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మామిడి శోభన్ బాబు గౌడ్ మాట్లాడుతూ,బుర్ర మల్సూర్ గౌడ్ ఎంతో కష్టపడి, అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు పట్టణ అధ్యక్షుడి స్థాయికి చేరుకోవడం అభినందనీయమన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలపై పోరాడే మల్సూర్ గౌడ్ రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. మల్సూర్ గౌడ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సత్కారానికి బుర్ర మల్సూర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన శోభన్ బాబు గౌడ్‌కు మరియు ఆర్వీఎస్పీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ ప్రజా పక్షాన నిలబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ



కార్యక్రమంలో ఆర్వీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొల్లోజు శివకృష్ణ, నరేష్ గౌడ్, నవీన్ లతో పాటు పెన్ పహాడ్ మండలం నుండి అధిక సంఖ్యలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయదీప్ పుట్టువెంట్రుకల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ/నడిగూడెం, ఆగస్టు 23, ప్రజా జ్యోతి**

కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన అమరబోయిన సతీష్‌మౌనిక రాణి దంపతుల కుమారుడు జయదీప్ పుట్టువెంట్రుకల కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై చిన్నారిని ఆప్యాయంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి జయదీప్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారి తల్లిదండ్రులు అమరబోయిన సతీష్‌మౌనిక రాణి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# శాఖాపురంలో ఘనంగా శ్రావణ మాసబోనాలు...

## - భారీగా తరలివచ్చిన భక్తులు

**నిడమనూరు,ఆగస్టు23(ప్రజాజ్యోతి) :**

మండలంలోని శాఖాపురం గ్రామంలో ఆదివారం శ్రావణమాస బోనాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో సర్పంచ్ చేకూరి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా శ్రావణ మాసం బోనాలు జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ చేకూరి సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామదేవతలు ఈదమ్మ, ముత్యాలమ్మ,బొడ్రాయి వద్ద నైవేద్యం పెట్టీ పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలను సమర్పించారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లపుదాసు సోవమ్మ,వార్డ్ మెంబర్లు ,గ్రామ పెద్దలు,యువతీయువకులు ,వివిధ కులసంఘాల నాయకులు, గ్రామస్థులు , తదితరులు,పాల్గొన్నారు.





